# పిత్రోత్సాహం

జె.యు.బి.వి. ప్రసాదు

హైదరాబాద్‌లో న్యూసైన్సు కాలేజీలో రెండవ యేడాది బి.యస్సీలో చేరాను. ఆ రోజు కాలేజీకి మొదటిసారిగా బయలుదేరుతూ వుంటే, 'న్యూసైన్సు కాలేజీలో చేరావటగా' అంటూ పలకరించింది ఎదుటి వాటా వాళ్ల అమ్మాయి శేషు.

మేం వుంటున్న లోగిట్లో ఇంటి వాళ్లతో కలిపి నాలుగు వాటాలున్నాయి. అన్నీ బ్రాహ్మణ కుటుంబాలే ఆ వాటాల్లో. బ్రాహ్మణులు కాని వాళ్లకు అద్దెకిచ్చేవారు కాదు.


శేషు ఇంటర్మీడియెట్ రెండవ యేడాది చదువుతోంది. ఆ అమ్మాయి వేళాకోళానికి వళ్లు మండిపోయింది. వెంటనే ఘాటుగా జవాబిద్దామని నోరు తెరవబోయాను.

'ఆల్‌ద బెస్ట్' అంటూ నవ్వింది.

నన్ను నేను సంభాళించుకున్నాను. సిటీ వాళ్ళ హాస్యాలు ఇలా వుంటాయన్నమాట! పుట్టినప్పటినుంచీ కాకినాడ టౌన్‌లో పెరిగాను. అక్కకి ఈ వూళ్లో ఉద్యోగం రావడంతో బతకడం కోసం కుటుంబంతో సహా హైదరాబాద్ వచ్చాం. ఇంకా ఈ సిటీ వాతావరణానికి అలవాటు పడాలి అని నిశ్చయించుకున్నాను.

'థాంక్స్' చెప్పి ముందుకు సాగాను.

కాలేజీకి వెళ్లే కొత్తలో నన్ను ఎక్కువమంది అడిగిన ప్రశ్న



'మీ నాయన ఏం జేస్తడు?' అని

నాకు వళ్ళు మండిపోయేది ఆ ప్రశ్న వింటే.

ఒకరోజు కాలేజీ ఆఫీసు గుమాస్తా అదే ప్రశ్న అడిగాడు.

'అలా గౌరవం లేకుండా అడుగుతారేమిటి?'మీ నాన్నగారు' అని అనాలి. అయినా ఆయన ఎవర్నీ ఏమీ చెయ్యరు' అని కోపంగా జవాబిచ్చాను.

'ఈ సిటీలో మేం గిట్లనే మాట్బాడతాం' అన్నాడు ఆ గుమాస్తా.

మాట్లాడకుండా వెళ్ళిపోయాను అక్కడనుంచీ.

అదే రోజు మా క్లాస్‌మేట్ యాదగిరి అడిగాడు.

'ఏంది భాయ్! మీ నాయన ఏం జేస్తడు?'

మీద పడి కరిచినంత పనిచేశాను.

'మా నాన్నగారు నీకేమన్నా మేనమామా, అంత గౌరవం లేకుండా మాట్లాడుతున్నావు? సరిగా మర్యాదగా మాట్లాడరాదూ? బుద్ధి లేదూ?' అని తూర్పు గోదావరి జిల్లా భాషలో తిట్టాను.

'గట్లంటవేంది భాయ్! వూర్కే పరేషాన్ అవతవెందుకు? ఈ వూళ్లో బాస గిట్లనే వుంటది గద! నీ ఆంధ్ర బాస నాకు తెల్వదు బే!' అన్నాడు.

అక్కడే కాస్సేపుంటే ఏ రాయో తీసుకుని వాడి మొహం బద్దలు కొడతానని భయం వేసి, అక్కడ నుంచీ వెళ్ళిపోయాను.

నా అసలు బాధ వీళ్ల భాష కాదు.

వీళ్లకు చెప్పటానికి నా దగ్గర జవాబు లేదు. అదీ నా కష్టం. ఎందుకంటే మా నాన్న నిజంగా ఏమీ చేయడు. ఆరేళ్ల కిందట హోటల్ వ్యాపారం దివాళా తీసినప్పటినుంచీ ఏమీ చెయ్యటం లేదు సంపాదనకి. అక్కకున్న చిన్న వుద్యోగంతో కొంప నడుస్తోంది. ఆయన ఒకళ్ల దగ్గర లొంగి పని చేయలేడట. ఆత్మాభిమానంట. వ్యాపారం తప్పితే మరొకటి చేయలేడట. కానీ పెట్టుబడి లేకపోవటం చేత వ్యాపారం చెయ్యలేకపోతున్నాడుట.

ఆ విషయాలు వింటే వళ్లు మండిపోతుంది నాకు. ఏమన్నా అంటే మక్కెలు విరగకొడతాడనే భయంతో నోరు మూసుకుని వూరుకున్నాను.

ఆరోజు కాలేజీ నుంచి ఇంటికి వెళ్ళేసరికి, ఇంట్లో అంతా హడావిడిగా వుంది. అమ్మా, నాన్నల మొహాలు సంతోషంతో వెలిగిపోతున్నాయి.

పక్క సందులో వుండే పార్థసారథిగారు మా నాన్నకి గీతబోధ చేస్తున్నారు.

'అలాచెయ్యి వెంకట్రావూ, బాగుంటుంది. కొన్నాళ్లలో ఆ భగవంతుడి కృప వల్ల అభివృద్ధి చెందుతుంది. పడ్డవాడెప్పుడూ చెడలేదు. రేపు తిథీ, నక్షత్రం అన్నీ బాగున్నాయి. కాబట్టి నువ్వూ, నీ పిల్లాడూ పూజ చేసి మొదలుపెట్టండి కార్యక్రమం రేపు మధ్యాహ్నం. నేను కూడా వచ్చి కాసేపుంటాను మీతో. ఇంక వెళ్ళి వస్తాను' అంటూ బయటికి కదిలారు.

నాన్న ఆయన్ని వీధి వరకూ సాగనంపడానికి వెళ్లాడు.

ఇంటినిండా ఏవేవో సామానులున్నాయి. పెద్ద, పెద్ద పొయ్యిలూ, పెద్ద బూర్లె మూకుడ్లూ, గరిటెలూ, ఇంకా చాలా సామానులున్నాయి.

'ఏమిటమ్మా ఇదంతా? ఏం జరుగుతోంది?' అర్థం కాక అడిగాను.

'నాన్న రేపు తిలక్‌నగర్‌లో కొట్టుపెడుతున్నారు. పచ్చి మిరపకాయ బజ్జీలు, బోండాలు, పకోడీలు చేసి అమ్ముతారు. దాంతో మనకి సంపాదన వస్తుంది కదా వేణ్ణీళ్లకి చన్నీళ్ళు తోడుగా. కాలేజీ అయిపోయాక నువ్వు కూడా నాన్నకు సాయం చేయాలి' అమ్మ సంతోషంగా వివరించింది.

నాక్కూడా సంతోషం వేసింది నాన్న సంపాదన మొదలుపెట్టబోతున్నందుకు. నాకు చేతనైన సాయం నేనూ చెయ్యాలని నిశ్చయించుకున్నాను.

'మరి ఇవన్నీ కొనడానికి పెట్టుబడి ఎక్కడి నుంచీ వచ్చింది?' అడిగాను అనుమానంగా.

'మీ మేనమామ పంపాడు డబ్బు అప్పుగా! ఈ వ్యాపారంలో నిలదొక్కుకోగానే నాన్న ఆ అప్పు తీర్చేస్తారు' అంది అమ్మ భరోసాగా.

మామయ్య దగ్గరనుంచీ మళ్లీ అప్పు తీసుకున్నారంటే మనసు చివుక్కుమంది. యేడేళ్ళ కిందట ఆయన దగ్గర కొంత డబ్బు అప్పు తీసుకుని ఇప్పటి వరకూ ఇవ్వలేదు. మళ్ళీ అప్పు!

నా వుత్సాహం సగం చచ్చిపోయింది. అయినా నా మాట వినేవాళ్ళు ఎవరు ఇక్కడ?

ఆ మరుసటి రోజు ఆదివారం. పది దాటాక నాన్న, పార్థసారథిగార్లతో నేను మా బజ్జీల కొట్టు ప్రారంభోత్సవానికి వెళ్ళాను. ఆ కొట్టు ఒక కల్లు కాంపౌండ్‌ని అనుకుని వుంది. కల్లు కాంపౌండ్ అంటే పెద్దపగ్ర. అక్కడక్కడా కాస్త గడ్డి వుంది ఆ పెద్ద ఖాళీ గ్రౌండ్‌లో. ఒక మూల రెండు, మూడు పాకలున్నాయి కల్లూ, సారా అమ్మడానికి. సాయంకాలం అయ్యాక చాలా మంది మనుషులువచ్చి, ఆ గ్రౌండ్‌లో కూర్చుని తాగుతారు. మా కొట్టులోంచి పచ్చి మిరపకాయ బజ్జీలు కొనుక్కుంటారని మావాళ్ల ప్లాను.

అవాక్కయిపోయాను ఆ లొకాల్టీ చూడగానే.

మా నాన్న అద్దెకి తీసుకున్న కొట్టు ఒకటే గది వీధివేపుగా. దానికి పెద్ద షట్టరు కింది నించి పైకి తీయడానికి గోడౌన్ లాగా. ఆ గది ముందర కొంత ఖాళీ స్థలం పొయ్యి పెట్టుకుని బజ్జీలు వేయడానికి.


మా నాన్న కుక్. నేను కాషియర్.

ముందరగా పార్థసారథిగారి ఆధ్వర్యంలో నాన్న చిన్న పూజ చేశాడు. తరువాత పొయ్యి అంటించి, మొదటి వాయిలో వండిన బజ్జీలు పార్థసారథిగారికి పెట్టాడు చేసిన సహాయానికి కృతజ్ఞతగా.

## బాక్సాఫీస్ హిట్...

***విలేకరి:*** *ఏమండీ నిర్మాతగారూ, మీరేమో మీ కొత్త సినిమా బాక్సాఫీస్ హిట్ అంటున్నారు. మరి ఎక్కడా థియేటర్లలో ఆడడం లేదే?*

***నిర్మాత :*** *విడుదలయిన రోజు సాయంకాలానికే బాక్సులన్నీ ఆఫీసుకొచ్చాయండి. మాది బాక్స్ - ఆఫీస్ - హిట్టు..!*



నాకూ పెట్టబోతే వద్దనేశాను.

చుట్టూ వున్న వాతావరణం చూస్తే నాకు చాలా దిగులేసింది. రిక్షా లాగేవాళ్లూ, సోడాలమ్మే వాళ్ళూ, ఆకతాయిగా బీడీలు కాలుస్తూ తిరిగే పిల్లలూ, చెట్టుకింద పేకాడే శ్రామికులూ, తాగుబోతులు మా కస్టమర్లు.

వాళ్లకి మా మొహాలు చూడగానే మేమెవరమో అర్థం అయిపోయింది. నాన్నని పెద్ద పంతులూ అనీ, నన్ను చిన్న పంతులూ అనీ పిలిచారు.

'ఏయ్ చిన్న పంతులూ! నాలుగు వేడి వేడి బజ్జీలు పార్సిల్ చెయ్యి!' అంటూ ఒకడు పకోడి పళ్ళెంలో చెయ్యిపెట్టి ఒక పకోడి ముక్క రుచి చూశాడు.

కస్టమర్లని ఏమీ అనకూడదట.

అందుకని, మర్యాదగా, 'అలా పళ్ళెంలో చేతులు పెట్టకండి. మిగిలిన కస్టమర్లకి నచ్చదు. మీకు రుచికి కావాలంటే చెప్పండి. నేనే ఇస్తాను' అని అన్నాను.

వాడో వెర్రి నవ్వు నవ్వాడు.

***

రోజులు భారంగా అలా గడుస్తున్నాయి.

ఆరోజు కాలేజీకి వెళ్ళే దారిలో నా క్లాస్‌మేట్ నరసిమ్మ మర్యాదగా అడిగాడు.

'మీ నాన్నగారేం పనిచేస్తారు?'

కల్లు కాంపౌండ్ దగ్గర బజ్జీలు అమ్ముతారని చెప్పటానికి సిగ్గేసింది. అసలా విషయం ఎలాగో కాలేజీలో తెలిసి కొంత మంది యేడిపిస్తారేమోనని ఒకటే దిగులుగా, భయంగా వుంది.

తాగుబోతులకి బజ్జీలు అమ్మాలంటే చాలా బాధగా వుండేది.

ఏమీ జవాబు చెప్పకుండా మాట మార్చాను అప్పటికి.

నాకు ఇంకో సమస్య వచ్చింది అప్పుడు. అది నా చదువు.


కాలేజీ మూడింటికి అవగానే, మూడు మైళ్ళు నడుచుకుంటూ ఇంటికి చేరేసరికి మూడున్నర అయ్యేది.

అప్పటికే నాన్న బజ్జీల కొట్టుకు వెళ్లిపోయేవాడు. అమ్మ పెట్టింది ఏదో కాస్తతిని, నాలుగు కల్లా నేనూ కల్లు కాంపౌండ్ దగ్గరకి చేరేవాడిని. దగ్గర దోవని చెప్పి, ఆ గ్రౌండ్‌లోంచి అడ్డంగా వెళ్ళేవాడిని. అక్కడంతా ఎప్పుడూ ఒక రకమైన కంపు కొడుతూ వెగటుగా వుండేది.

వెళ్ళేటపుడు కాలేజీ పుస్తకాలు తీసుకెళ్లేవాడిని చదువుకోవడానికి. అవి నిజంగా హస్తభూషణాలే. మధ్య మధ్యలో దొరికే చిన్న ఇంటర్వెల్‌లో పుస్తకం తిరగేస్తే ఒక్క ముక్కా బుర్రకెక్కేది కాదు.

దానికితోడు కొన్ని బేరాలు తొందరగా తెమిలేవి కావు.

కొంతమంది బేరమాడేవాళ్ళు 'ఎక్కువ బజ్జీలిస్తావా' అని.



ఒకడు, 'అదేం పుస్తకం?' అనడిగాడు పుస్తకం చూసి.

'నేను బి.యస్సీ చదువుతున్నాను' అన్నాను కాస్త గొప్పగా.

ఆ మాటవిని నాకు కాస్త గౌరవం ఇస్తాడని ఆశపడ్డాను.

'అలాగా! అంటే పెద్ద బడన్నమాట' అన్నాడు తలపంకిస్తూ.

ఏదో కాలేజీ చదువు చదివి, పెద్ద వుద్యోగం చేసి, ఏదో అయిపోదామని కలలు కంటుంటే, ఈ ఖర్మ ఏమిటో అర్థం కాలేదు నాకు.

ఎలాగో అలాగ మా నాన్న ఆ కొట్టు మూసేస్తే బాగుణ్ణు అనే కోరిక ఎక్కువయిపోయింది. సరిగ్గా చదవకపోవడం వల్ల క్లాసు పరీక్షల్లో మార్కులు సరిగా వచ్చేవి కావు. రాత్రి పదయ్యాక గానీ కొంప చేరేవాడిని కాదు. అప్పుడు చదవాలన్న కోరిక ఏమీ వుండేది కాదు. కాస్త తినగానే నిద్ర వచ్చేది. కాస్సేపు ఏదో చదివినట్టు నటించి పడుకునేవాడిని.

మర్నాడు మళ్ళీ మామూలే. ఆదివారం కూడా శలవు లేదు. ఫ్రెండ్సుతో ఆడుకోవడానికి అస్సలు వీలుండేది కాదు. మా కాంపౌండ్‌లో చాలా మంది పిల్లలుండేవారు. రోజూ సాయంకాలం కాంపౌండ్ ముందరున్న ఖాళీ స్థలంలో క్రికెట్ ఆడేవారు. నాకు ఆట రాకపోయినా వాళ్ళతో సరదాగా ఆడేవాడిని వచ్చిన కొత్తలో. ఆడుతున్నంతసేపూ, ఏమీ గుర్తు రాక, చాలా సంతోషంగా వుండేది. వుత్త పుణ్యానికి నవ్వు వచ్చేది ఆడుతుంటే. వూరికే ఒకరి నొకరు వేళాకోళాలు చేసుకునే వాళ్ళం. శరీరానికి శ్రమ కలిగి, మనసు కూడా ఫ్రెష్‌గా వుండేది.

బజ్జీల కొట్టు తెరిచాక ఆట మొహమే చూడ్డానికి వీలవలేదు. అందరూ గ్రౌండ్‌లో చేరి క్రికెట్‌కి సంసిద్ధం అవుతూ వుంటే, నేను బజ్జీలమ్మడానికి కల్లు కాంపౌండు దగ్గరకి బయలుదేరాలి. ఒక్కోసారి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగేవి వాళ్ళు నావేపు సానుభూతిగా చూసినప్పుడు.

ఆ బజ్జీల కొట్టుకు మనసులో శాపనార్థాలు పెట్టుకున్నాను.

ఈ కష్టాలే కాకుండా, ఒక రోజు చెప్పి పెట్టకుండా వచ్చింది ఇంకో పెద్ద కష్టం.

'మనం ఇక్కడే కూర్చుని అమ్ముదామంటే బేరాలు సరిగా రావటం లేదు. నేను పొయ్యి, పార్సిలింగ్ చూసుకుంటాను. నువ్వు ఆ గ్రౌండ్‌లో కెళ్ళి కస్టమర్ల దగ్గర ఆర్డర్లు పట్టుకుని రా' అన్నాడు నాన్న ఒకరోజు.

కొంతమంది పిల్లలు బుట్టల్లో తిండిపదార్థాలు పెట్టుకుని, ఆ గ్రౌండ్‌లో కూర్చుని తాగుతున్న వాళ్ళ దగ్గరికి వెళ్ళి అమ్మేవారు. తాగుతున్నవాళ్ళు లేచి మా కొట్టు దగ్గరికి రావడానికి బద్ధకమూ, విసుగూ వేసి, ఆ బుట్టల్లోవే కొనుక్కునేవారు. కొంతమంది మాత్రం ముందరే మా దగ్గర బజ్జీలు కొనుక్కుని, అప్పుడు గ్రౌండ్‌లోకెళ్ళేవారు తాగడానికి.

ఎక్కువమంది ఆడవాళ్ళు మగవాళ్ళతో కలిసి వచ్చేవాళ్ళు. రాత్రి పదింటికి ఆ గ్రౌండ్‌లోంచి ఇంటి దారి పడితే, విపరీతమైన కంపుకొడుతూ వుండేది కల్లూ, సారా, మాంసాల వాసనలతో.

మా నాన్న చెప్పింది వినగానే అవాక్కయిపోయాను. అసలు నమ్మలేకపోయాను ఆయన అలా అన్నాడని. కాలేజీలో బి.యస్సీ చదివే కొడుకుని, తాగుబోతుల దగ్గరికి వెళ్ళి బజ్జీలు అమ్మమన్నాడా ఈయన అని ఆశ్చర్యం, బాధా వేశాయి.

'నాకిష్టం లేదు నాన్నా వాళ్ళ దగ్గరకెళ్ళి అమ్మడం. వాళ్ళే ఇక్కడకొచ్చి కొనుక్కుంటారు లే!' అన్నాను అయిష్టంగా.

అంతే నాన్నకి కోపం వచ్చేసింది.

'నీ బోడి బి.యస్సీ చదువుకి ఫోజులు కొడుతున్నావా? మనవసరం కొద్దీ మనం పని చేసుకోవాలి. ఒకళ్ళ సొమ్మేం దోచేసుకోవడం లేదు. మన కష్టం మనం పడుతున్నాం. ఎంత చదువుకుంటే ఏం ప్రయోజనం? పొగరుమోతుతనం తప్ప తెలివి తేటలుంటేగా! నోరు మూసుకుని చెప్పిన మాట విను' గట్టిగా తిట్టాడు.

నోరెత్తకుండా భయంతో తిట్లన్నీ తిన్నాను. ఏం చేయడానికీ పాలుపోక అలాగే కాసేపు కూర్చున్నాను.

అప్పుడు లేచి, నా మనసులో రేగుతున్న దుఃఖాన్ని అదిమి పెట్టుకుంటూ, ఆ తాగుబోతుల దగ్గరికెళ్ళాను.

'వేడి వేడి పచ్చి మిరపకాయ బజ్జీలున్నాయి తీసుకురానాండీ నంచుకోవడానికి?' అని మొదటి సారి గద్గదస్వరంతో అడిగితే ఆ కస్టమరుకి అర్థం కాలేదు నేనేమన్నానో.

గొంతు సవరించుకుని మళ్ళీ చెప్పాను. అప్పుడు ఇచ్చాడు ఆర్డరు.


నాన్న చెప్పింది నిజమే! ఆ తాగుబోతుల దగ్గర కెళ్ళి అమ్మితే ఎక్కువ బజ్జీలు అమ్ముడయ్యాయి.

అయితే చాలా సార్లు అటూ ఇటూ తిరగాల్సి వచ్చేది నాకు.

మొదట ఆర్డరు తీసుకునేవాడిని. తరువాత డెలివరీ చేసేవాడిని. ఆ తరువాత రిపీటెడ్ ఆర్డర్స్. ఇంకో రెండు సార్లు తిరగాల్సి వచ్చేది.

## దిసీజ్ మై లైఫ్

### – హాలీవుడ్ నటి హల్లేబెర్రీ



హాలీవుడ్ నటి హల్లేబెర్రీకి జీవితమెప్పుడూ పూలపాన్పు కాదు. రెండుసార్లు విడాకులు తీసుకుంది. ఒకసారి ఆత్మహత్యాయత్నం చేసింది. అయినా ఆ నిరాశా నిస్పృహల నుంచి బయటికి వచ్చింది. నటిగా నిలదొక్కుకుంది. ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ అవార్డు దక్కించుకుంది.

''మా నాన్న ఆఫ్రికన్. అమ్మ అమెరికన్. స్కూల్లో నన్ను వివక్షతో చూసేవాళ్ళు. నాన్న పెద్ద తాగుబోతు. నాకు నాలుగేళ్ళ వయసులో అమ్మా నాన్న విడాకులు తీసుకున్నారు. నేను కొన్నాళ్ళు నాన్న వద్దే వున్నాను. నాకు ఎనిమిదేళ్ళు వచ్చేసరికి అమ్మా నాన్న మళ్ళీ కలుసుకున్నారు. మళ్ళీ విడిపోయారు. ఇక మా నాన్నతో వుండకూడదని నిర్ణయించుకున్నాను. నాన్నతోనే వుండివుంటే నేను కూడా తాగుబోతుని అయ్యివుండేదాన్ని. అమ్మ డయబెటిస్ పేషంట్. అయినా పిల్లల్ని సాకడంకోసం పగలూ రాత్రీ కష్టపడేది. *1994*లో బేస్‌బాల్ ఆటగాడు డేవిస్ జస్టిన్‌ని నేను పెళ్ళి చేసుకున్నాను. అతను నన్ను హింసించేవాడు. రెండేళ్ళ తరువాత విడాకులు తీసుకున్నాను. తీవ్రమైన నిరాశతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. ప్రయత్నం చేసి విఫలమయ్యాను.

*2001*లో సంగీత దర్శకుడు ఎరిక్ బెనెట్‌ని పెళ్ళి చేసుకున్నాను. ఆ పెళ్ళి కూడా విఫలమైంది. మనం కోరుకున్నట్టుగా నూటికి నూరుశాతం మగవాడు ఎక్కడా దొరకడు. ఎంతోకొంత రాజీ పడాలి. నాకు ఒంటరితనమంటే ఇష్టం. సెట్స్‌పై వున్నపుడు మన చుట్టూ మనుషులుంటారు. జుట్టు సర్దుతూ, మేకప్ సరిచేస్తూ. ఇంట్లో కూడా మనుషుల మధ్య వుండాలంటే విసుగు.

మూడేళ్ళ క్రితం నాకు యాక్సిడెంట్ అయింది. తలకు తగిలిన గాయంతో చాలా విషయాలు మరిచిపోయాను. ఇదొక అదృష్టం. నా కళ్ళలో ఏదో తెలియని విషాదం కనిపిస్తూ వుంటుందని, అందుకే నా నడక చాలా బావుంటుందని అంటూ వుంటారు. బహుశా చిన్ననాటి జ్ఞాపకాలు నా కళ్ళలో కనిపిస్తుంటాయేమో!

చివరగా డబ్బులు కలెక్టు చేసుకునేటప్పుడు వచ్చేది అసలు కష్టం.

ఓ పట్టాన ఇచ్చేవారు కాదు.

'ఏంటి తొందర? మల్లా ఆర్డరిత్తామేమో! పోయి మల్లారా!' అనేవాళ్ళు.

ఫిజిక్స్ లాగ్‌లో రీడింగులు కూడా అంత కష్ట పడి గుర్తుంచుకునేవాడిని కాదు!

మొదట్లో గుర్తుండక, కాగితమూ, పెన్సిలూ జేబులో పెట్టుకుని పనిచేసేవాడిని. కొన్నాళ్ళకి కాగితం అవసరం లేని చాకచక్యం వచ్చేసింది.

ప్రతీరోజు గండమే!

ఎక్కడ ఈ విషయం కాలేజీలో తెలిసిపోతుందో అనే భయం ఒక పక్క!

రోజు రోజుకీ సహనం చచ్చిపోసాగింది. ఏమీ చెయ్యలేని నిస్సహాయ పరిస్థితి.

ఆ రోజు మామూలుగానే ఆర్డర్ బుకింగ్ లూ, డెలివరీలూ, కలెక్ష న్లూ చేస్తున్నాను మన సులో యేడ్చుకుంటూ.

రాత్రి పదవబోతుంది. ఆఖరి కలెక్షన్ చేసేస్తే, ఇంక నాన్న ఇంటికి పొమ్మంటాడు. జీవితంలో ఇంకో రోజు అయిపోతుంది మరొక్క రోజు మొదలవ్వడానికి!

'ఏమండీ! డబ్బులివ్వండీ వెళ్ళిపోతాను' అన్నాను మూడోసారి, 'పదహారేళ్ళ వయసు' సినిమాలో చంద్రమోహన్ లెవల్లో వెర్రిమొహం వేసుకుని.

ఈ ఆఖరి ఇద్దరు కస్టమర్లలో ఒకరు ఆడ, ఒకరు మొగా. చాలా సేపటి నుంచి తాగుతున్నారు.

బాగానే బజ్జీలు తిన్నారు కూడా. ఆ ఆడావిడ వుండుండి ఆ మగమనిషి మీదకి ఒరిగి ఏదో అంటుంది.

ఆ మగమనిషి ఏదో పెద్ద జోకయినట్టు వెకిలిగా నవ్వుతాడు.

నాకు భరించశక్యంగా లేవు వాళ్ల వేషాలు.

'వుండబ్బా పంతులూ! ఇత్తాంలే!' అందావిడ ఓరగా నావేపు చూస్తూ.


నేనేమీ మాట్లాడలేదు.

నేనింకా అక్కడే వుండగానే వాళ్ళిద్దరూ నెమ్మదిగా సరసాలు మొదలుపెట్టారు.

అది చూడగానే నాకు భయం మొదలయింది.

'మా నాన్నగార్ని పంపిస్తానులెండి డబ్బుల కోసం. నేను వెళ్తున్నాను' అని ముందుకు కదిలాను.

'వుండు పంతులూ! ఏం తొందర' అంటూ ఆ ఆడమనిషి నా చెయ్యి పట్టుకుని ఒక్క గుంజు గుంజింది. అలా జరుగుతుందని అనుకోక పోవడం వల్ల, ఏమరపాటుగా వున్న నేను, బాలన్స్ తప్పి, తూలి ఆవిడ మీద పడ్డాను. వెంటనే జరిగింది అర్థం అయి లేచి నించున్నాను. వాళ్ళిద్దరూ ఒకటే నవ్వసాగారు. బాగా తాగి వళ్ళు తెలియకుండా వున్నారు.



అవమానంతో వళ్ళూ, మనసూ రెండూ దహించుకుపోయాయి. కళ్ళలోంచి నీళ్ళు కారిపోయాయి ఆగకుండా.

ఏమనుకున్నాడో ఆ మొగమనిషి నా చేతిలో డబ్బు పెట్టాడు. పరుగులాంటి నడకతో కొట్టు దగ్గరకొచ్చాను.

'ఆలస్యం అయిందేంరా? ఇంటికెళ్ళవూ?' అన్నాడు నాన్న.

నేనేమీ మాట్లాడలేదు. నా తడి కళ్ళు ఆయనకి కనబడకుండా బుర్ర తిప్పుకుని, సామానులు సర్దుకున్నాను.

**'కాలేజీ అయినప్పటినుంచీ నా చేత కల్లు కాంపౌండ్ దగ్గర తాగుబోతులకి బజ్జీలమ్మిస్తూ వుంటే నాకేం చదువొస్తుంది? అసలు చదువుకోవాలనే ఇంట్రస్టే చచ్చిపోతుంది. నేనక్కడ బండ చాకిరీ చేస్తూ వుంటే, మీరిక్కడ హాయిగా ఇంట్లో కూర్చున్నారు. ఎప్పుడో విసుగుపుట్టి కొంపలోంచి పారిపోతాను. శని వదిలిపోతుంది అందరికీ!**

ఇంటికి వెళ్ళేసరికి అక్క ఏదో పుస్తకం చదువుతూ కనబడింది.

'ఎలా వుందిరా చదువు?' అడిగింది మామూలుగా.

'ఎలా వుంటుంది? నా మొహంలా వుంది' అన్నాను మండిపడుతూ.

అక్క తెల్లబోయింది.

'ఏమయింది నీకు? అలా తిక్కగా మాట్లాడుతున్నావేమిటి?' అంది అక్క కోపంగా.

అమ్మ కూడా అయిష్టంగా చూసింది.

అంతే! నాకు తెగింపు వచ్చేసింది.

'కాలేజీ అయినప్పటినుంచీ నా చేత కల్లు కాంపౌండ్ దగ్గర తాగుబోతులకి బజ్జీలమ్మిస్తూ వుంటే నాకేం చదువొస్తుంది? అసలు చదువుకోవాలనే ఇంట్రస్టే చచ్చిపోతుంది. నేనక్కడ బండ చాకిరీ చేస్తూ వుంటే, మీరిక్కడ హాయిగా ఇంట్లో కూర్చున్నారు. ఎప్పుడో విసుగుపుట్టి కొంపలోంచి పారిపోతాను. శని వదిలిపోతుంది అందరికీ!' గట్టిగా అరిచాను.

అమ్మా, అక్కా నోట మాట రాకుండా అయిపోయారు.

నాకు అన్నం ఏమీ తినబుద్ధికాలేదు.

మాట్లాడకుండా నా పక్క వేసుకుని, దుప్పటి ముసుగుపెట్టాను.

నిండా మునిగినవాడికి చలేమిటీ! ఆ రోజు చదువుతున్నట్టు నటించక్కరలేదని లోపల్లోపల సంతోషం కూడా కలిగింది.

ఒక అరగంట పోయాక నాన్న ఇంటికి వచ్చాడు.

ఆయన భోజనం చెయ్యగానే అక్క అంది.

'నాన్నగారండీ! రేపటినుంచీ వాడిని కొట్టుకు తీసుకెళ్ళకండీ! వాడేమీ చదవటం లేదు సరిగా'

ఇంక నాన్నకి నసాళానికంటుకుంది కోపం.

'వీడూ, వీడి బోడి బి.యస్సీ చదువూ! ఏం

## కాలిన గాయాలకు హోమియో మందు

హోమియోపతిక్ మందులకు మళ్ళీ మంచిరోజులొచ్చాయి. డయాబెటిస్ నుంచి కీళ్ల నొప్పుల వరకూ ఇప్పుడు అందరూ హోమియో మందుల వాడకంలో తలమునకలై వున్నారు. హోమియోపతి మందుల వాడకాన్ని దృష్టిలో వుంచుకొని 'స్కెవాబ్ ఇండియా' వారు కాలిన గాయాలకు ఓ కొత్త క్రీమ్‌ను పరిచయం చేశారు. ముఖ్యంగా వంటింట్లో గృహిణులకు అప్పుడప్పుడు చిన్న చిన్న ఫైర్ ఇన్సిడెంట్‌లు సంభవిస్తుంటాయి. ఇలాంటి చిన్న




గాయాలకు వీళ్లు రూపొందించిన 'తొపి క్యాంథరిస్-టిఎమ్' మందు సరికొత్త బాధా నివారిణిగా పనిచేస్తుందిట. బాధను మరిపింపచేయడంలోనూ, పూర్వపు చర్మాన్ని తేవడంలోనూ ఈ మందు ఉపయోగపడుతుందిట. 25 గ్రాములు ప్యాక్‌తో మార్కెట్లోకి విడుదలైన ఈ 'తొపి క్యాంథరిన్-టిఎమ్' ధర కేవలం 35 రూపాయలు మాత్రమే. ప్రతి గృహిణీ వాడవలసిన మందు ఇది.

## మన్నికనిచ్చే బ్యాటరీలు

ఆరో ఇంటర్నేషనల్ వారు ప్రమోట్ చేసినవి ఈ 'ఒకయా' బ్యాటరీలు. జపనీస్ టెక్నాలజీస్‌తో రూపొందించబడిన ఈ బ్యాటరీలు మన్నికనివ్వడమే కాదు, అత్యధిక ఉష్ణోగ్రతలో, అతిశీతలంలోనూ పనిచేస్తాయిట. ఇవి భారతదేశ వాతావరణ పరిస్థితుల్లో చక్కగా ఇమిడిపోతాయని ఉత్పత్తిదారుల నమ్మకం. ఇవి యుపిఎస్ సిస్టమ్స్, పిసిఓ మెషిన్స్, టెలికమ్యూనికేషన్స్




ఎక్విప్‌మెంట్, సోలార్ లాంతర్స్, ఎమర్జన్సీ లైటింగ్, హోమ్ లైటింగ్, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, టాయ్స్, సెక్యూరిటీ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్, పోర్టబుల్ వీడియో కెమెరాలకు, ఎలక్ట్రానిక్ క్యాష్ రిజిస్టర్స్ వంటి వివిధ పరికరాలకు ఉపయోగించుకునే అవకాశముంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మూడువేలకు పైగా సేల్స్ మరియు సర్వీసింగ్ డీలర్లను కలిగి వున్న ఈ సంస్థ బ్యాటరీ అమ్మకంలో ముందడుగు వేస్తోంది.



చూసుకుని మిడిసిపడుతున్నాడు వీడు? ఏం బాగుపడతాడు వీడింక? నాశనం అయిపోతాడు. ముష్టెత్తుక్కుని బతకాల్సి వస్తుంది వీడికి. నాశనం అయిపోతాడు. అక్కడకీ అంతపనీ నేనే చేసుకుంటున్నాను. ఆ కాస్త పనీ చెయ్యడానికి వీడికింత పొగరా? బాగుపడే మనుషులు ఇలా ప్రవర్తించరు. రేపటినుంచీ మొత్తం పని నేనే చూసుకుంటాను. ఆ వెధవని కొట్టుకి రావద్దని చెప్పండి! ముష్టి వెధవని!' అంటూ తిట్టాడు.

దుప్పటి ముసుగు కదిలించలేదు.

'వంద తిట్లు తిడితే తిట్టావు, ఓ బొబ్బట్టు ముక్క పెట్టు' అందిట ఒకావిడ.

తిడితే తిట్టాడు గానీ, ఇంక కొట్టుకు రావద్దన్నందుకు సంతోషం పట్టలేకపోయాను.

నా పాత శాపనార్థాలు ఏం ఫలించాయో తెలియదు గానీ, ఇంకో నెలరోజులకి నాన్న ఆ కొట్టు మూసేశాడు. మళ్ళీ సంపాదనేమీ లేకుండా ఇంట్లోనే వుండటం మొదలుపెట్టాడు.

అక్క సంపాదన మాకే సరిపోకుండా వుంటే, అమ్మమ్మ కూడా వచ్చింది మా దగ్గర వుండటానికి. అలాగే గడుస్తున్నాయి రోజులు.

ఆ రోజు మలక్‌పేట లైబ్రరీలో వ్యాసరచన పోటీలున్నాయి. కాలేజీ నోటీసు బోర్డులో ఆ పోటీ ప్రకటన పెట్టారు. నాకు వ్యాసరచన అంటే చాలా ఇష్టం.

నల్లకుంట నుంచీ మలక్‌పేట వెళ్ళాలంటే, బస్సులోనైనా వెళ్ళాలి, లేదా లోకల్ రైల్లోనన్నా వెళ్ళాలి.

రెంటికీ టికెట్ కొనడానికి డబ్బుల్లేవు. విద్యానగర్ స్టేషన్ ఇంటికి పక్కనే. అక్కడ నుంచీ పట్టాలు పట్టుకుపోతే ముందర కాచిగూడా స్టేషనూ, తరువాత మలక్‌పేట స్టేషనూ.

చక్కగా పట్టాల వెంబడి, ముక్కు తరచూ మూసుకుంటూ, నడుచుకుంటూ మలక్‌పేట లైబ్రరీకి వెళ్ళాను.

తీరా చూస్తే వ్యాసరచన పోటీలు పోస్ట్‌పోన్ చేస్తున్నట్టు బోర్డు పెట్టారు.

ఈసురోమంటూ తిరుగుముఖం పట్టాను.

మలక్‌పేట స్టేషనుకీ, కాచిగూడా స్టేషనుకీ మధ్య ఒక బ్రిడ్జి వుంది.

ఆ బ్రిడ్జి మీద రెండు జతల రైలు పట్టాలు ఎడం, ఎడంగా మధ్యలో పెద్ద గాప్‌తో వున్నాయి.

ఆ గాప్‌కి మధ్య పెద్ద స్థంభాలు రైలు పట్టాల లెవల్‌కన్నా ఒక అడుగు తక్కువ లెవల్లో వున్నాయి. ఏ పట్టాల మీద ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియదు. వచ్చేటప్పుడు ఆ సంగతి పట్టకుండా మామూలుగా వచ్చేశాను.

ఇంటికి వెళ్ళేటప్పుడు బ్రిడ్జి మధ్యలో వుండగా మలక్‌పేట స్టేషన్‌నుంచీ ఒక లోకల్ రైలు ఆ మీటరు గేజ్ మీద బయలుదేరింది. అది నన్ను సమీపిస్తోంది. వెనక్కి మలక్‌పేట స్టేషనుకి వెళ్ళలేను. రైలుకన్నా ముందుర స్పీడుగా పరిగెత్తి కాచిగూడా స్టేషనుకీ చేరలేను. అవతల పట్టాల మీదకి వెళ్దామంటే, అవి చాలా ఎడంగా వున్నాయి. గెంతలేను అంతదూరం. ఇంక చావు తథ్యమేమో అనిపించింది.

చావు తెలివితేటలంటారే, అలాంటివి కలిగాయి సడన్‌గా. కొన్ని గజాలు ఆ పట్టాల మీద పరిగెత్తి, అక్కడ నించి ఎడంగా వున్న ఒక స్థంభం మీదకి గెంతి, నిలదొక్కుకున్నాను. అప్పటికి ఆ రైలు దగ్గర కొచ్చేసింది. అది నెమ్మదిగా వెళ్ళే లోకల్‌రైలు కాదు. ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్సో, మరోటో. ఆ స్థంభం మీద ముడుచుకుని కూర్చుని, బుర్ర మోకాళ్ళ మధ్యలో పెట్టుకుని, చెవులు గట్టిగా మూసుకున్నాను. ఆ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు, మూడడుగుల దూరం నుంచీ చప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయింది. ఆ గాలి వేగానికి ఒళ్ళంతా కదిలిపోయింది. అక్కడ నించీ జారి కింద కాలవలో పడిపోతానేమోనని దడ పుట్టింది.

రైలు వెళ్ళిన కాస్సేపటి వరకూ దడ తగ్గలేదు.

ఆ స్థంభం మీద నించీ మళ్ళీ పట్టాల మీదకి గెంతి, అక్కడ నుంచీ కాచిగూడా స్టేషను వరకూ ఆగకుండా ఒకటే పరుగు!

ఆ భయంకరమైన అనుభవాన్ని తలుచుకుంటూ, నామీద నేనే జాలిపడుతూ ఇల్లు చేరాను.

ఇంట్లో వాతావరణం అర్థం అయిపోయింది.

ఇంట్లో వంట చేసిన దాఖలాలు కనిపించలేదు.

అంటే ఆ పూటకి పస్తుండాలన్నమాట. ఈ మధ్య కాలంలో ఇలాంటివి అలవాటయిపోయాయి.

చేతికందిన ఆర్గానిక్ కెమిస్ట్రీ పుస్తకం తీసుకుని, పెరట్లో ఒక చెట్టుకిందకి చేరాను.

కాసేపటికి అమ్మమ్మ అక్కడికి వచ్చింది. ఆవిడకి బ్రహ్మ చెముడు. అన్నీ సైగలతో చెప్పాలి ఆవిడకి. పాపం అంత పెద్దావిడ కూడా మాతో పాటు పస్తుంది.

'అవునూ, నాకు తెలియక అడుగుతానూ? మొగాడన్నాక బయటకి వెళ్ళి ఏదో పనిచేసి సంపాదించాలి.

పెళ్ళాం, పిల్లలని పోషించాలి. ఏం పనీ చేయకుండా ఇంట్లో కూర్చుంటే పిల్లలకి తిండెలా వస్తుందో? ముష్టివాడు కూడా ముష్టెత్తి పిల్లలని పోషించడానికి చూస్తాడు. అంతకన్న కనాకష్టం అయితే ఎట్లా?' అంటూ తన బాధని వెళ్ళబోసుకుంది.

'అదంతా మా ఖర్మ!' అంటూ నా నుదురు కొట్టుకుని సైగచేశాను. ఆకలితో విసుగ్గా వుండి, రైలు సంఘటన చాలా చికాకు కలిగించింది.

అదే సమయానికి, ఆ చెట్టుకు కొంచెం దూరంగా వున్న టాయ్‌లెట్‌లోంచి నాన్న బయటకి వచ్చి ఇంట్లోకి వెళ్ళాడు. ఆయన్ని అమ్మమ్మ చూడలేదు చెట్టుకింద పడ్డ ఆకులేరుతూ. నేను చూసి గతుక్కుమన్నాను.

ఇవాళ పొద్దున్నే లేచి ఎవరి ముఖం చూశానో అని ఆలోచించాను.

ఇంక ఇంట్లోకి వెళితే మళ్ళీ నాన్న తిడతాడేమో! తిడితే తిట్టాడులే, మాట్లాడక పోతే సరి.

దులిపేసుకోవడమే! మరి కొడతాడేమో? కొడితే వదిలించుకుని పారిపోవడమే! నా అంత స్పీడుగా పరిగెత్తలేడుగా. అయినా పారిపోతుంటే, రోడ్డు మీద వెంటబడి కొట్టడానికి పరిగెత్తుతాడా!?

నా ఆలోచనలకి నాకే నవ్వు వచ్చింది.

అలా భయపడ్డట్టుగా నాకే ఆపదా ముంచుకు రాలేదు.

ఆ మర్నాడే ఒక వంటలు చేసేవాళ్ళ గ్రూపులో చేరాడు సంపాదించడానికి. అంతే కాకుండా బ్రాహ్మణార్థాలు కూడా చేసి తన కుటుంబాన్ని చేతనయినట్టుగా పోషించడం మొదలుపెట్టాడు.

అది నాకెంతో సంతోషంగా అనిపించింది.

అప్పటినుంచీ 'మీ నాయన ఏం జేస్తడు?' అని అడిగిన వాళ్ళందరికీ, 'మా నాన్న వంటలు చేస్తాడు. బ్రాహ్మణార్థాలు కూడా చేస్తాడు' అని గొప్పగా చెప్పటం మొదలుపెట్టాను.

అప్పటినుంచీ జీవితంలో మళ్ళీ పస్తునేది తెలియలేదు.

'పిత్రోత్సాహం' తండ్రి జన్మనిచ్చినందుకే కాదు.....

★



## ఎన్నికల్లో పోటీ చేయను

"నేను మా నాన్నగారి స్వగ్రామం అజంఘర్ వెళ్ళినప్పుడు వేలాది కుటుంబాలు మళ్ళీ నన్ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయమని అడిగారు. కాని నేను వారికి ఒక్కటే చెప్పాను. ఇప్పుడు రాజ్యసభ పదవైనా గౌరవంగా వచ్చిన పదవి కాబట్టి చేపట్టాను కాని అప్పుడు కూడా పోటీ చేసే ఉద్దేశం లేదని వారికి చెప్పాను. అంతేకాదు దీనిబదులు ఏదైనా సాంఘిక సేవ చేస్తే మంచిదని కూడా వారికి చెప్పాను" అని చెబుతోంది ఈ విలక్షణ నటి షబానా అజ్మీ. ముంబయ్‌లోని సంజయ్‌గాంధీ నేషనల్ పార్క్‌కు దగ్గరలో సుమారు 16వేల కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు పూనుకున్న షబానా ఎన్నికలంటే మాత్రం ఏహ్యాభావంతో చూస్తోంది. ఐదేళ్ళకోసారి, వీలైతే మరింత ముందే ఎన్నికలు రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కొత్త ప్రభుత్వాలు, కొత్త నాయకులూ ప్రజల బాధలను తీర్చే దశలో లేరని షబానా అభిప్రాయం. ఎన్నికలనేవి ప్రజాస్వామ్య దేశాలలో ఓ స్టంట్ అని చెబుతోంది.